సూర్య
www.suryaa.com
17వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
శుక్రవారం,12 ఏప్రిల్ 2024



# పోరాటయోధుడు మహాత్మ జ్యోతిరావు పూలే

## - బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పిల్లి మురళీమోహన్



**రామచంద్రపురం,మేజర్‌న్యూస్ :** మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి కార్యక్రమం గురువారం స్థానిక రాజగోపాల్ సెంటర్‌లో ఉన్న సత్యదేవ కాంప్లెక్స్ హాలులో రామచంద్రపురం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పిల్లి మురళీమోహన్ వెంకటరమణ అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఆయన పూలె చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పిల్లి మురళి మాట్లాడుతూ సమాజంలోని కులపరమైన వివక్షతను అన్యాయాలను రూపుమాపడానికి తన జీవితాన్ని ధారపోసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావుపూలే అని అన్నారు. సీనియర్ న్యాయవాది కొండేపూడి భరత్ కుమార్ మాట్లాడుతూ ఆనాటి సమాజంలో వివక్షత గురైన వెనుకబడిన, నిమ్న జాతి వర్గీయులను అజ్ఞానంలో నుండి విజ్ఞానంలోకి నడిపించిన మహనీయుడు జ్యోతిబాపూలే అని అన్నారు. సీనియర్ న్యాయవాది పలివెల వెంకటరమణ మాట్లాడుతూ ఆనాటి సమాజంలో అణచబడిన స్త్రీలకు సమానత్వం కలిగించాలని స్త్రీ విద్యకు పాటుపడి సమాజ శ్రేయస్సుకు శ్రమించిన నిరంతర శ్రామికుడు జ్యోతిరావుపూలే అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు కట్టా సూర్యనారాయణ, ఇళ్ల సూర్యనారాయణ, ఎంపీటీసీలు పలివెల సత్యనారాయణ, కొప్పిశెట్టి ఏడుకొండలు, నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు కాజా జగన్నాథం, రాంబాబు, బిజెపి నాయకులు టేకుమూడి సత్యనారాయణ, బ్రాహ్మణ సంఘం నాయకులు, న్యాయవాది మామిడిపల్లి వెంకట సుబ్బారావు, పిల్లి గణపతి, ఆర్టీసీ యూనియన్ నాయకులు జి. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# సిద్ధం అంటున్న జగన్‌కు యుద్ధం ఇవ్వబోతున్నాం

**బీసీల తలరాతలు మార్చేందుకే డిక్లరేషన్ తెచ్చాం**
**త్వరలోనే ఎస్సీ,ఎస్టీ,ముస్లిం డిక్లరేషన్**
**ప్రజలు కొట్టే దెబ్బతో తాడేపల్లి కోట బద్ధలవ్వాలి..**
**అధికారంలోకి వచ్చాక పోలీసుల సమస్యలు పరిష్కరిస్తాం**
**అంబాజీపేట ప్రజాగళం సభలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు**



**అమలాపురం,సూర్య ప్రతినిధి :**

బీసీల తలరాతలు మార్చేందుకే బీసీ డిక్లరేషన్ తెచ్చామని,50 ఏళ్లకే బీసీలకు పెన్షన్‌ఇస్తామని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.సబ్ ప్లాన్ కింద ఏడాదికి రూ.30 వేలు చొప్పున ఐదేళ్లలో రూ.లక్షా50వేలుఖర్చుపెట్టి బీసీలను ఆర్థికంగా ఆదుకుంటాం. తూర్పు గోదావరి జిల్లా పి.గన్నవరం,అమలాపురం ప్రజాగళం సభలో చంద్ర బాబు ప్రసంగిస్తూ.. స్థానికసంస్థల్లో 34రిజర్వేషన్లు కల్పిస్తాం. చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్ల కోసం పోరాడతాం.చట్టబద్ధంగా కులగణన చేస్తాం. బీసీల కోసం ప్రత్యేక చట్టం తెస్తాం. ఆదరణ కింద రూ. 5వేల కోట్లు ఖర్చు పెడతాం. చంద్రన్న బీమా రూ.10లక్షలకు పెంచుతాం. బీసీలకు న్యాయం చేసే బాధ్యత తీసుకుంటాం అన్నారు .ప్రజల ఉత్సాహం, కసిచూస్తుంటే ఎన్డీఏ కూటమి గెలుపు లాంఛనమే అని తేలిపోయింది. ప్రజా స్పందన ప్రభుత్వ వ్యతిరేకతకు అద్దం పడుతోంది. మన ఆడబిడ్డలు, వీరవనితలు పోలింగ్ ఎప్పుడా అని ఎదురుచూస్తున్నారు. ఒక్క చాన్స్ ఇచ్చినందుకు జగన్‌రెడ్డి ఏం చేశాడో



చూశారుగా. ఐదేళ్ల జగన్ రెడ్డి అరాచక పాలనతో ఇబ్బందులు పడ్డ మీలో భరోసా నింపేందుకే నేనూ ,పవన్ వచ్చాము. సిద్ధం అంటున్న జగన్ రెడ్డికి మర్చిపోలేని యుద్ధం ఇవ్వబోతున్నాం.దానికి మీరు సిద్ధమా ? అంటూ ఉత్సాహాన్ని నింపారు.

**పోలీసుల సమస్యలు పరిష్కరిస్తాం..** ప్రభుత్వ ఉద్యోగులకు భద్రత లేకుండా పోయింది. పోలీసులకు బకాయిపడ్డ నిధులను ప్రభుత్వం ఇవ్వలేదు. విశాఖలోఎస్‌పీఎఫ్‌కానిస్టేబుల్‌శంకర్రావుఆర్థిక ఇబ్బందుల తో చనిపోయాడు. కానిస్టేబుల్ శంకర్రావు కుటుంబ సభ్యులకు నాప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. రాష్ట్రంలో పోలీసు సిబ్బందిపై ఒత్తిళ్లు ఉన్నమాటవాస్తవమే.పగలు,రాత్రితేడాలేకుండా శాంతిభద్రతు లు కాపడే పోలీసులు ఆర్థిక పరిస్థితులను, ఆరోగ్యాన్ని ప్రభుత్వం పట్టించుకోవాలి.కానిస్టేబుళ్లవిషయంలో లీవ్‌బకాయిలు ఎన్నో నెలలుగా ప్రభుత్వం బకాయిపడింది. పోలీసులకు

- తరువాయి 2లో..

## నడుంపల్లి గ్రామంలో మహాత్మ జ్యోతి బాపూలే జయంతి వేడుకలు



**పెరవలి, మేజర్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం నడుంపల్లి గ్రామంలో ఏప్రిల్ 11వ తేదీ గురువారం గౌడ సంఘం ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతిభాపూలే 197 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో అతిధిగా హాజరైన బీఎస్పీ నిడదవోలు అభ్యర్థి గుమ్మాపు చిత్రసేను మాట్లాడుతూ శూద్ర ,అతి శూద్ర కులాలకు విద్య అందించడం కోసం, సొంతం గా పాఠశాలలు, హాస్టల్ లు ఏర్పాటు చేసి జ్ఞానాన్ని పంచిన గొప్ప యోధుడు మహాత్మా జ్యోతిబా పులే అని కొనియాడారు. 1888లో ప్రజలు జ్యోతి బాపూలే ని మహాత్మా అనే బిరుదు ఇచ్చారు అని, తన భార్య సావిత్రి భాయ్ పూలే ని మొదటి మహిళా టీచర్ గా తీర్చిదిద్దిన ఘనత పూలే ది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అరేపల్లి. అంజి బాబు, కప్పల. ఇశ్రాయిల్, చిటికిన. సత్తిబాబు, అరేపల్లి. నరేష్, నరమామిడి. నరసన్నలతో పాటు గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ సత్యదేవుని కళ్యాణం ఏర్పాట్లపై అన్ని విభాగాల అధికారులతో ఈవో సమీక్ష



**అన్నవరం, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణస్వామివారి దేవస్థానంలో వచ్చే మే నెలలో 18వ తేదీ నుంచి 24వ తేదీ వరకు జరుగు శ్రీ స్వామివారి దివ్య కళ్యాణ మహెూత్సవంను అత్యంత వైభవంగా నిర్వహించడానికి, భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయడానికి దేవస్థానం ఈవో కె.రామచంద్ర మోహన్ సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో పిఆర్ఓ దామెర్ల కృష్ణారావు, వైదిక కమిటీ సభ్యులు, డిసి రమేష్ బాబు, ఇంజనీరింగ్ విభాగము, కాలేజీ ప్రిన్సిపాల్స్, శానిటరీ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# దెబ్బతిన్న రహదారి



-పొంచి ఉన్న ప్రమాదం
-పట్టించుకోని
అధికారులు
ప్రజాప్రతినిధులు

**వి.ఆర్.పురం,మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని శబరి వంతెన దగ్గర రహదారి పూర్తి గాదెబ్బతినిప్ర మాద కరంగామారింది. వాహన దారులు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. ప్రతీరోజు వందలాది వాహనాలు ఈ రహదారిపై రాకపోకలు సాగిస్తూఉంటాయి. రహదారి దెబ్బతిని ప్రమాదం పొంచిఉన్నా పట్టించుకునేవారే కరువయ్యరని వాహన దారులు అసహనంవ్యక్తంచేస్తున్నారు. తరచు గా ప్రమాదాలు జరుగుతున్నాయని,ఇకనైనాదెబ్బతిన్న రహదారిని మరమ్మత్తులు చేపట్టాలని వాహన దారులు, వరరామ చంద్రాపురం, కూనవరం,మండలప్రజలుముక్తకంఠంతో కోరుతున్నారు.

## గొల్లప్రోలులో వైఎస్ఆర్ పార్టీ ఎన్నికల ప్రచారం



**గొల్లప్రోలు, మేజర్ న్యూస్ :** గొల్లప్రోలు పట్టణ ప్రథమ వార్డు సూరంపేటలో గురువారం నాడు వైయస్సార్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మైనం రాజా ఆధ్వర్యంలో ఇంటింటా ప్రసార కార్యక్రమము జోరుగా నిర్వహించారు. దీనిలో భాగంగా వైయస్సార్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు మొగలి అయ్యారావు, వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకుడు రిటర్ సీఫ్ ఇంజనీర్ అనిశెట్టి వెంకట సుబ్బారావు, గొల్లప్రోలు విశాల సహకార పరపతి సంఘం చైర్మన్ జ్యోతుల బీముడు, గొల్లప్రోలు నగర పంచాయతీ వైస్ చైర్మన్ తెడ్లపు నాగేంద్ర, గండేటి శ్రీరామచంద్రమూర్తి, పార్టీ నాయకులు గడపగడపకు వెళ్లి ప్రభుత్వం ద్వారా పేదలకు చేరుతున్న సంక్షేమ అభివృద్ధి పలాల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రచారంలో సూరంపేట ప్రజలు నాయకులకు ప్రజా సమస్యలను వివరించారు. సూరంపేట లో స్ట్రీట్ లైట్లు వెలగడం లేదన్నారు. దీనిపై పార్టీ నాయకులు సంబంధిత అధికారులకు సమాచారం అందించడంతో సమస్య పరిష్కారం దిశగా ప్రణాళికలు అమలపరుస్తున్నట్లు సంబంధిత అధికారులు సమాచారం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు నగర పంచాయతీ కౌన్సిలర్లు, గృహ సారధులు, వైయస్సార్ పార్టీ కేడర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓటమి భయంతో తప్పుడు పత్రికలో తప్పుడు వార్తలు రాయిస్తున్న ద్వారంపూడి

## - మల్లిపూడి వీరు, తుమ్మల రమేష్



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఓటమి భయంతో కాకినాడ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి వైసిపి పార్టీ అవినీతి పత్రికలు తప్పుడు వార్తలు రాయిస్తూ కాకినాడ నగర ప్రజలు మభ్యపెట్టాలని చూస్తున్నాడని తెలుగుదేశం పార్టీ కాకినాడ నగర అధ్యక్ష కార్యదర్శులు మల్లిపూడి వీరు, తుమ్మల రమేష్ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాకినాడ సిటీ అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అభ్యర్థి వనమాడి కొండబాబుకు ప్రజల్లో వస్తున్న ప్రజా ఆదరణ చూసి ద్వారంపూడి వెన్నులో వణుకు పుట్టి, తన తప్పుడు పత్రికలో తప్పుడు వార్తలు రాయిస్తున్నాడని, ద్వారంపూడి ఎన్నికల ప్రచారంలో ప్రజలు వస్తున్నట్టు, కొండబాబు ఎన్నికలు ప్రచారంలో ప్రజలు రావట్లేదని లేనివి ఉన్నట్లుగా జరిగినవి జరుగునట్లుగా పాత ఫోటోలు తీసుకువచ్చి ప్రజలను దృష్టిని మరల్చడానికి తప్పుడు పత్రికల్లో వార్తలు రాయిస్తున్నాడని, ద్వారంపూడి ఎన్ని జిమ్మిక్కులు వేసిన వైసిపి పార్టీని ద్వారంపూడిని కాకినాడ నగరం నుండి తరిమి కొట్టడానికి కాకినాడ నగర ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ప్రతి డివిజన్లో ద్వారంపూడి ప్రచారానికి వైసీపీ నాయకులు, కార్యకర్తలు రాకపోవడం చేత వాలంటరీ చేత రాజీనామాల చేయించే రాజకీయాల్లో ప్రచారానికి వాడుకునే దుస్థితికి ద్వారంపూడి ఎందుకు దిగజారాడో కాకినాడ నగర ప్రజలకు తెలుసని పేర్కొన్నారు. తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి వనమాడి కొండబాబుకు ప్రతి డివిజన్ ఎన్నికల ప్రచారంలో స్థానిక ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పట్టి నీరాజనాలు పొందుతున్నారని, ద్వారంపూడిలా ఎవరు సెల్‌ఫోన్‌లో వీడియోలు గాని ఫోటోలు గాని రికార్డు చేయకూడదు, పత్రికా విలేకరులు రాకూడదు అని నిబంధనలు తెలుగుదేశం పార్టీ ఎన్నడూ పెట్టలేదని, ద్వారంపూడిలా దొంగచాటుగా తిరగకుండా పత్రికా విలేకరుల సమక్షంలోనే ప్రజల్లో తిరుగుతున్నారన్న విషయం ద్వారంపూడి తెలుసుకోవాలని, రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం జనసేన బిజెపి శ్రేణుల మద్దతుతో ప్రజల ఆదరాభిమానాలతో అఖండ మెజారిటీతో కొండబాబు నెగ్గడం, ద్వారంపూడి మూట ముల్లె సదురుకొని ఐవరేకోస్టుకు పారిపోవడం ఖాయమని పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఓమ్మి బాలాజీ, బంగారు సత్యనారాయణ, చోడుపల్లి సతీష్, కసింకోట చంద్రశేఖర్, మూగు రాజు, మెరుగు రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం ముంపు బాధితులకు పూర్తి న్యాయం చేస్తాం

## -ఎన్.డి.ఏ.కూటమి



**వి.ఆర్.పురం,మేజర్‌న్యూస్ :** పోలవరం ముంపు బాధితులకు ప్యాకేజీ కావాలన్నా..! రావాలన్నా జనసేనపార్టీ, తెలుగుదేశం పార్టీ, భారతీయ జనతా పార్టీల,అభ్యర్థులుఅరకు పార్లమెంట్ అభ్యర్థి కొత్తపల్లి గీత, రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే ఉమ్మడి అభ్యర్థి మిరియాల శిరీషాదేవి, గెలిపిస్తే మీ సమస్య పరిస్కారానికి కొత్త ప్రభుత్వం వచ్చిన వెంటనేపరిష్కరిస్తుందని, మూడు పార్టీల నాయకులు,తెలుగుదేశంపార్టీ మండల అధ్యక్షులు ఆచంట శ్రీనివాసరావు, జనసేనపార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ, బి.జె.పి పార్టీ మండల అధ్యక్షులు ముత్యాల రాంబాబు స్పష్టం చేశారు. గురువారం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆచంట శ్రీనివాసరావు ఇంటి ఆవరణలో సీనియర్ నాయకులు, మాజీ జడ్పీ.టి.సి ముత్యాల రామారావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్యాల రామారావు మాట్లాడుతూ వాలంట్రీలకు 10,000/-రూపాయలు జీతాలు పెంచుతామని చెప్పడం చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు. వికలాంగులకు 6000/-రూపాయలు వృద్ధులకు 4000/-రూపాయలు బి.సి.లకు 50 ఏళ్లు నిండినవారికి పెన్షన్ సౌకర్యం కల్పించాలని అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ప్రకటించడం ఆయన ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. ఎన్.డి.ఏ. ఆడబిడ్డలు అరకు పార్లమెంట్, కొత్తపల్లి గీత,రంపచోడవరం నియోజకవర్గ, అభ్యర్థి మిరియాల శిరీషాదేవిని, ఓట్లువేసి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్.డి.ఏ, విజయాన్ని ఎవ్వరూ ఆపలేరని భారీ మెజారిటీతో గెలిచి తీరుతామని అన్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జడ్పీటిసి వాళ్ళ రంగారెడ్డి, మండల కార్యదర్శి బురకా కన్నారావు, వాణిజ్య విభాగం అధ్యక్షులు బీరక సూర్య ప్రకాష్ రావు,జనసేనపార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ,మండల కార్యదర్శి కెచ్చేల పోసిరెడ్డి, బి.జె.పి,పార్టీ నాయకులు పాయం వెంకయ్య,భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ముత్యాల రాంబాబు,కడుపు రాజు,తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన హరీష్ బాలయోగి



**అమలాపురం, మేజర్ న్యూస్ :** ముస్లింలకు సంబంధించిన అన్ని సబ్సిడీ రుణాలు, పథకాలను గత 5 ఏళ్లలో వైసీపీ ప్రభుత్వం నిలిపివేసిందని ఉమ్మడి ఎంపీ అభ్యర్థి హరీష్ బాలయోగి విమర్శించారు. చంద్రబాబు నాయకత్వం తోనే ముస్లింలకు సముచిత న్యాయం దక్కుతుందని స్పష్టం చేశారు. రంజాన్ సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు ఆయన గురువారం ఓ ప్రకటనలో శుభాకాంక్షలు తెలియజేశారు. రంజాన్ మాసమంతా కఠినమైన ఉపవాసాలు చేపట్టిన ప్రతి ఒక్కరికీ అల్లాహ్ సంపూర్ణ ఆరోగ్యం, శుభం చేకూర్చాలని దువా చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని మసీదులు, ముస్లిం శ్మశానవాటికలు, షాదిఖానాల అభివృద్ధికి రానున్న తెలుగుదేశం ప్రభుత్వంలో చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. గతంలో రేషన్ దుకాణాల ద్వారా అందించే రంజాన్ తోఫా, ముస్లింల పిల్లలకు విద్యా రుణాలు, కార్పొరేషన్ రుణాలను వైసీపీ ప్రభుత్వం నిలిపివేసిందని గుర్తు చేశారు. వచ్చే టీడీపీ కూటమి ప్రభుత్వంలో ముస్లింలకు నామినేటెడ్ పదవులతో అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ముస్లింల సంక్షేమానికి కృషి చేసే తనను అమలాపురం ఎంపీగా, తెలుగుదేశం-జనసేన-బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు..



**కొత్తపేట,మేజర్‌న్యూస్ :** మండలంలోని ముస్లిం సోదరులు రంజాన్ పండగను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. స్థానిక కమ్మిరెడ్డి పాలెంలోని జామియా మసీదు, మార్కెట్ వీధిలో మజీద్ జూబేర్, వానపల్లి, పలివేల గ్రామాలలో ఉన్న మసీదులలో మత గురువుల ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు రంజాన్ పండుగ సందర్భంగా గురువారం ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా నూతన వస్త్రాలు ధరించి మసీదులకు చేరుకుని వారి దైవాన్ని ప్రార్ధించారు. అనంతరం చిన్నా,పెద్దా తారతమ్యం లేకుండా ఒకరికిఒకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రజలంతా సుఖశాంతులతో జీవించాలని అల్లాను ప్రార్ధించారు.పవిత్రమైన ఖురాన్ అవతరించినమాసాన్నిరంజాన్‌పండుగగా జరుపుకుంటామని ముస్లిం సోదరులు తెలిపారు.

## అన్నదాన భవన నిర్మాణానికి రూ.లక్ష విరాళం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి అన్నదాన భవన నిర్మాణానికి గురువారం రావులపాలెంకి చెందిన వెలగల కాశీ విశ్వేశ్వర రెడ్డి, వెంకట లక్ష్మి దంపతులు రూ. 1,11,116 లక్షలు విరాళంగా అందించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. డిప్యూటీ కమిషనర్ భూపతి రాజు కిషోర్ కుమార్, సిబ్బంది స్వామివారి చిత్రపటం అందించారు.

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

- ఒకరికి తీవ్ర గాయాలు..పరిస్థితి విషమం
- భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలింపు



**చింతూరు, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు నుండి వి.ఆర్.పురం వెళ్లే దారిలో ఎయిర్టెల్ టవర్ వద్ద గురువారం మధ్యాహ్నం రెండు ద్విచక్ర వాహనదారులు ఎదురెదురుగా ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో తెలంగాణ రాష్ట్రం ఇల్లందు మండలంకు చెందిన సుభాష్ నగర్ పాఠశాలలో పనిచేస్తున్న టీచర్ జార లాలయ్య కు తీవ్ర గాయాలయ్యాయి. 108 వాహనం ద్వారా చింతూరు ప్రభుత్వ ఆసుపత్రికి హుటాహుటిన తరలించి ప్రథమ చికిత్స నిర్వహించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## నెల్లిపూడి మ్యాంగో గార్డెన్ అక్రమాలపై..


# ఉలుకూ లేదు..

# పలుకూ లేదు..!?




**అన్నవరం సత్యదేవుని ఆలయానికి అత్యంత దగ్గరలో,కత్తిపూడి - వైజాగ్ జాతీయ రహదారికి ఆనుకొని వున్న శంఖవరం మండలం నెల్లిపూడి గ్రామంలో మ్యాంగో గార్డెన్‌పేరుతో సర్వే నెం.217/1లోని య.5.98సెంట్లలో చుట్టూ ప్రహారీ నిర్మించి, అంతర్గతంగా రోడ్లు వేసి, మక్కురాళ్ళు పాతి 13సెంట్లు, 3సెంట్లుగా ప్లాన్ తయారు చేసి ముక్కలుగా విభజించి యధేచ్ఛగా ఎటువంటి అనుమతులు లేకుండా అమాయక ప్రజలకు అమ్ముతూ రియల్ మోసం చేస్తున్న ఓ సంస్థ చీకటి బండారాన్ని సూర్య పత్రికలో పతాక శీర్షికలో వార్త ప్రచురితమైనా.. సంబంధిత రెవెన్యూ శాఖలో ఉలుకూ లేదు..పలుకూ లేదు! ఆ గ్రామ విఆర్‌వో అవినీతి వల్ల ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడింది. అక్కడ ప్లాట్ల కొనుగోలు చేసిన కొందరు ఇంటి ప్లానులు రాక తీవ్రంగా వేదన చెందుతున్నారు.మెసపోయామని గగ్గోలు పెడుతున్నారు. భూ బదలాయింపు చేసి ల్యాండ్ కన్వర్షన్ చార్జీలు కట్టించుకోవాల్సిన విఆర్‌వో... లక్షలాది రూపాయలు లంచాలు దిగమింగి.. ల్యాండ్‌కన్వర్షన్ చేయకుండా ... అక్కడ నూతన సర్వీస్ ఇవ్వడానికి కరెంట్ డిపార్టుమెంట్‌కి సిఫార్స్ చేస్తూ తనకి ఎటువంటి అభ్యంతరం లేదని దృవపత్రం ఇవ్వడం వెనుక లక్షలాది రూపాయలు చేతులు మారినట్లు ఫిర్యాదులుఅందుతున్నాయి. ఆ సిఫార్స్ లేఖ నకిలీదని.. విఆర్‌వో స్థాయి అధికారి ఎన్ ఓసి ఇవ్వడానికి లేదని తెలిసినా గత శంఖవరం ఎలక్ట్రికల్ జెఇ కూడా లంచాలు పుచ్చుకొని నిబంధనలకు వ్యతిరేకంగా అక్రమలే-అవుట్‌కి కరెంట్ ఇచ్చారని చెబుతున్నారు. ఇంకా ఈ అవినీతి వ్యవహారంలో ఎవరెవరి పాత్ర ఉందో కలెక్టర్ నివాస్ నిగ్గు తేల్చాలని ప్రజలు కోరుతున్నారు. రెవెన్యూ శాఖ అవినీతిపై ఉమ్మడిగోదావరి జిల్లా సూర్య బ్యూరో అందించిన క్షేత్రస్థాయిలో పరిశీలనాత్మక కథనం..**


**ఉమ్మడిగోదావరి జిల్లాల సూర్యబ్యూరో :**



జాతీయ రహదారికి అత్యంత దగ్గరగా ఉన్న శంఖవరం మండలం నెల్లిపూడి గ్రామంలో రియల్ వ్యాపారంజోరుగా సాగుతోంది. దాంతో పాటు అక్రమ లే-అవుట్లు కూడా మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతున్నాయి. అక్రమ లేఅవుట్లను గుర్తించివాటికి భూ బదలాయింపు (ల్యాండ్ కన్వర్షన్) చేయించి, ప్రభుత్వానికి ఆదాయం చేకూర్చాల్సిన గ్రామరెవెన్యూ అధికారి తన స్వంత లాభం చూసుకుంటూ లక్షలాది రూపాయలు లంచాలుగా దిగమించగడం నేర్చుకున్నాడని..

దీంతో ఎంతటి అవినీతి పనికైనా సిద్ధం అంటున్నాడని సమాచారం. అక్రమ లే-అవుట్‌లో కరెంట్ సర్వీస్ ఇవ్వడానికి తనకి ఎటువంటి అభ్యంతరం లేదని ధృవపత్రాన్ని సైతం ఇచ్చేంతగా బరితెగించాడని ..ఈ వ్యవహారంలో ప్రభుత్వ ఆదాయానికి గండి పడి విఆర్ ఓ మాత్రం లక్షల్లో గడించాడని అంటున్నారు.ఈ అక్రమ లే అవుట్ విషయంసూర్యపత్రికలోకథనం ప్రచురితమవ్వడంతో ఉన్నతాధికారులు చాలా తీవ్రంగా తీసుకున్నారు. అయితే శంఖవరం రెవెన్యూ అధికారులు మాత్రం ఈవిషయంలో ఉదాసీనంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ ఆదాయానికిభారీగాగండిపడి నావిఆర్‌ఓపై చర్యలకు వెనుకాడుతున్నారని తెలుస్తోంది. భూ బదలాయింపు జరపకుండా ఫాం ల్యాండ్ పేరుతో అక్రమ లే-అవుట్ చేసి,రోడ్లు పోసి, మక్కురాళు ళ్ళ పాతి, సర్వే నెం. 217/1 చుట్టూ అక్రమంగా ప్రహారీగోడనిర్మించి,

- మామూళ్ళ మత్తులో రెవెన్యూ శాఖ
- నెల్లిపూడి అక్రమ లే-అవుట్‌లో కరెంట్ సర్వీస్‌కి విఆర్‌వో సిఫార్స్ ధృవపత్రం
- భూ బదలాయింపు చేయించకుండా ధృవపత్రం జారీ లక్షలాది రూపాయలు మామూళ్ళు తీసుకున్నందుకేనా!
- ప్రభుత్వాదాయానికి విఆర్‌వో భారీ గండి
- సర్వే నెం 217/1లోని య.5.98 సెంట్ల భూమిలో ఫాంల్యాండ్ పేరుతో అక్రమ వెంచర్..
- ప్రముఖ పత్రిక సూర్యలో కథనం వచ్చినా పట్టిని రెవెన్యూ శాఖ
- జిల్లా కలెక్టర్ నివాస్ చర్యలు తీసుకోవాలని నెల్లిపూడి ప్రజల వినతి




నెల్లిపూడి విఆర్‌ఓ ఇచ్చిన ధృవపత్రం



ఫాంల్యాండ్ వెంచర్‌లో అక్రమంగా నిర్మించిన షెడ్

యధేచ్ఛగా అమ్ముకుంటున్నా చర్యలు తీసుకోవాల్సిన నెల్లిపూడి విఆర్‌వో, ఇతర అధికారులు ఉలుకు లేదు..పలుకులేదుఅనే విధంగా వ్యవహరిస్తు న్నారు. మొత్తం రెవెన్యూ శాఖఅక్రమలే-అవుట్‌భూ బదలాయింపు విషయంలో చూసిచూడనట్లు వ్యవహరిస్తు న్నారు. అక్రమలే-అవుట్ దారులతో సెటిల్‌మెంట్లు చేసుకుంటున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అక్రమలే-అవుట్‌దారులు ప్రభుత్వంలో ఓ మంత్రి పేరు చెప్పి రెవెన్యూశాఖలో కొందరు అధికారులను బెదిరించినట్లు చెబుతున్నారు.ఆ మంత్రి మాకు చాలా దగ్గరఅనిఆయనకి లక్షల్లో ముట్టజెప్పామని సదరు వ్యక్తులు బెదిరిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వానికి ఆదాయాన్ని రప్పించాల్సిన అధికారులే సొంతజేబులు లక్షల్లో నింపుకుంటున్నారు...

**ధృవపత్రం..** శంఖవరంమండలంనెల్లిపూడిగ్రామంలోసర్వే నెం.217/1లో బత్తుల సూర్యభాస్కర్‌కి 13 సెంట్లు భూమి ఉన్నట్లు అందులో పాక వేసుకునే నిమిత్తం బల్బ్ లైటింగ్ కోసం కరెంటు ఇవ్వాలని..గ్రామ విఆర్‌వోగా తనకు కరెంటు ఇవ్వడానికి ఎటువంటి అభ్యంతరం లేదని పేర్కొంటూ విఆర్‌వో సంతకం, స్టాంపు వేసిన ఓ కాగితాన్ని ధృవపత్రంగా లక్షలాది రూపాయలు లంచాలు మింగి ఈ అక్రమ లేఅవుట్ యజమానులకు విఆర్‌వో ఇచ్చేసారని దీనిపై పూర్తి స్థాయిలో విచారణ ఆర్డీఓ జరిపించాలని.ఆ ధృవపత్రం ఆధారంతో మొత్తం సర్వే నెం.217/1 లోని య 5.98 సెంట్లకు కరెంటు సర్వీస్ నడిపి కొనుగోలుదారులకు మొత్తం కరెంటు ఉన్నట్లు చూపించి రూ. కోట్ల వ్యాపారానికి ఈరియల్ మోసగాళ్ళు బరితెగించినట్లు తెలుస్తోంది. అసలు భూబదలాయింపు జరగకుండా, అక్రమంగా షెడ్లు నిర్మించి ఉన్న అక్రమ లేఅవుట్‌కు ఏవిధంగా విఆర్‌వో ధృవపత్రం ఇచ్చారు, ఈ మ్యాంగో గార్డెన్ వెంచర్ అవినీతి వెనుక ఎంతమంది పాత్ర ఉందో కలెక్టర్ నివాస్ నిగ్గు తేల్చాలని ప్రజలు కోరుతున్నారు.

## బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పూలే 196వ జయంతి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలోసంఘసంస్కర్తవిద్యావేత్తబడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి శ్రీ జ్యోతిబాపూలే 196 వ జయంతి సందర్భంగా కాకినాడ జిజిహెచ్ సెంటర్ నందు గల పూలే కాంస్య విగ్రహానికి ఘనంగా పూలమాలతో పుష్పమాలకృతిని చేయడం జరిగినది. ఈ సందర్భంగా బీసీల అభ్యున్నతికి మహాత్మా జ్యోతిరావు పూలే చేసిన సేవలను నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రామరాఘవ, రాష్ట్ర నాయకులు అద్దంకి వెంకన్నబాబు, కాకినాడ జిల్లా అధ్యక్షులు రామానుజం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గంటి రాధాకృష్ణ, ఆర్థిక కార్యదర్శి వాసంశెట్టి కామేశ్వరరావు, కాకినాడ టౌన్ అధ్యక్షులు చోడే శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సంగాడి రాజసింహ వర్మ, ఆర్థిక కార్యదర్శి ములంపాక శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు రాపాక శ్రీనివాస్ మరియు జిల్లా ఉద్యోగులందరూ పాల్గొన్నారు.


## ఘనంగా జ్యోతిరావు పూలే 197వ జయంతి



**రామచంద్రపురం,మేజర్‌న్యూస్ :** బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే అని నియోజకవర్గం మైనార్టీ బీసీ సంఘం నాయకుడు యాట్ల నాగేశ్వరరావు అన్నారు. జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా ద్రాక్షారామ మసీద్ సెంటర్ లో ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే దంపతులు విగ్రహాలు కు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కులవ్యవస్తకు వ్యతిరేకంగా సత్యశోధక్ సమాజ్ స్థాపించి. తన భార్య సావిత్రీబాయి పూలేతో ఎన్నో పాఠశాలలు ఏర్పాటు చేసి విద్యార్థులకు విద్యాభ్యాసంనేర్పించిఉన్నత స్థానాలను అధిరోహించిన మహనీయులు పూలే దంపతులు అని అన్నారు. అంబేడ్కర్ జయంతి, మహాత్మా గాంధీ జయంతి వలే పూలే జయంతి రోజున కూడా ప్రభుత్వం శెలవుదినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కలిదిండి వెంకట సుబ్బారావు, కొసన కామేశ్వరరావు, మేడిశెట్టి శ్రీనివాస్, యాట్ల రోజా రాణి, కటే సంజీవి, కాటే కృష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పిల్లి సూర్యప్రకాష్‌ని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటాం

- ద్రాక్షారామ విశ్వబ్రాహ్మణ సంఘం



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** రామచంద్రపురం మండలం ద్రాక్షారా మ గ్రామంలో నియోజకవర్గ విశ్వబ్రా హ్మణ సంఘం ఆధ్వర్యంలో శ్రీ పోతు లూరి వీరబ్రహ్మం గుడి వద్ద విశ్వబ్రాహ్మణులు టిడిపి పార్టీని వీడి సంఘ పెద్దలు అధిక సంఖ్యలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. నియోజకవర్గం వైఎస్ఆర్‌సిపి ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి సూర్య ప్రకాష్ సమక్షంలో వారికి పార్టీ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. విశ్వబ్రాహ్మణ సంఘం పెద్దలు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లోసూర్య ప్రకాష్‌ని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అబ్జర్వర్ చింతలపాటి శ్రీనివాస రాజు, వైయస్సార్సీపి ప్రజాప్రతినిధులు, నాయకులు, సంఘ పెద్దలు కొసనా భీమశంకర్, కార్పరి వెంకటేశ్వ రరావు, నెదునూరి సూరిబాబు, చెట్లరీ శివ, కొసన కాశీశ్వర్‌రావు, కొసన ప్రసాద్, భరణికని సత్యనారాయణ, టేకు శ్రీను, దాకోజు వీరబాబు, పోలవరపు సుబ్బారావు, దాకోజు వాసు పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన వ్యక్తి జ్యోతిరావు పూలే - ఎమ్మెల్యే



**బిక్కవోలు,మేజర్ న్యూస్ :** బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి కృషి చేసిన వ్యక్తులలో ప్రధానమైన ప్రథమ వ్యక్తి జ్యోతిరావు పూలే అని అనపర్తి ఎమ్మెల్యే డా. సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. పూలే జయంతి సందర్భంగా బిక్కవోలు గ్రామంలో జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జ్యోతిరావుపూలేనిఆదర్శంగా తీసుకోవాలని, ఆయన ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని, ఈ రోజున ఆయనను స్మరించుకోవడంచాలాఅదృష్టమనిఅన్నారు.ఈ కార్యక్రమంలో బీసీనాయకులు,వైఎస్ఆర్సిపినాయకులుపాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో రంజాన్ ప్రార్ధనలు



**పెదపూడి,మేజర్‌న్యూస్:** ముస్లింలకు అత్యంత పవిత్రమైన ఈద్-ఉల్-ఫితర్‌రంజాన్ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. 30 రోజులు పాటు కఠిన ఉపవాసాలుఆచరించిన ముస్లింలు చంద్ర దర్శనంతో గురువారం నాడు ఈద్ నమాజ్ ఆచరించారు. పెదపూడి మండలంలోనిపెద్దాడ, జి.మామిడాడ మసీదుల్లో ముస్లీంలు అత్యంత భక్తి శ్రద్ధలతో రంజాన్ ప్రార్థనలు నిర్వహించారు. నెల రోజులు పాటు కఠిన ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లింలు రంజాన్ పండుగతోవాటిని విరమించారు. ముస్లింలు స్థానికులకు సేమ్యా, శీతల పానీయాలను పంపిణీ చేశారు.ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముభారక్ చెప్పుకున్నారు. మామిడాడలో జరిగిన ప్రార్థనల్లో ఇమామ్ మాట్లాడుతూ పరమతసహనంతోపాటు ప్రతివ్యక్తిని ఆదుకోవా లని తలంపు ఉండాలన్నారు. రంజాన్ మాసంలో ఆకలి దప్పికలను ఓర్చుకున్నట్లు మిగతా రోజుల్లో కూడా సాటివారి ఆకలిని గమనించి వారికి ఆదరణ ఇవ్వాలని పేర్కొన్నారు. పదిమందికి మేలు చేయమని ఖురాన్ బోధనలు చెబుతాయని పేర్కొన్నారు. ముస్లింలు నూతన వస్త్రాలు ధరించి అత్తరు వాసనలతో గుబాలింపును పరిమళింపజేశారు. అనంతరం పండగ ఆధ్యాత్మిక ప్రసంగాలను ఆయా మసీదులో ఇమాములు చేశారు. చిన్నారులు, పెద్దలు సందడి చేశారు. ఖబర్ స్థానాలకు వెళ్లి సమాధులపై పువ్వులు వేసి ప్రార్దనలు జరిపారు.

## సిద్ధం అంటున్న జగన్‌కు

# యుద్ధం ఇవ్వబోతున్నాం..

1పేజి తరువాయి

టీఏ,డీఏలు కూడా చెల్లించడం లేదు. టీడీపీ-జనసేన-బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పోలీసుల సమస్యలపరిష్కారానికి కృషిచేస్తాం అని చంద్ర బాబు హామీ ఇచ్చారు.

**సామాజిక న్యాయమే మా అజెండా..** కోనసీమకు వన్నె తెచ్చిన వ్యక్తి బాలయోగి. సాధారణ కుటుంబంలో పుట్టి లోక్ సభ స్పీకర్ గా ఎన్నికై పదవికి వన్నె తెచ్చారు. ప్రజల గుండెలల్లో బాలయోగి శాశ్వతంగా ఉంటారు. నేడు జ్యోతీరావు పూలె జయంతి. మొన్ననే జగ్గీవన్ రామ్ జయంతి జరుపుకున్నాం. అంబేద్కర్ జయంతి జరుపుకోబోతున్నాం. ముగ్గురి నాయకులు సాక్షిగా బడుగులను ఆదుకుంటామని హామీ ఇస్తున్నాం. భవిష్యత్ లో ఒక మాదిగలకు ఎమ్మెల్సీ ఇస్తాం. సామాజిక న్యాయం చేస్తాం. జగన్ రెడ్డి అరాచక పాలనతో జరిగిన సంక్షోభానికి చెక్ పెట్టే సమయం ఆసన్నమైందన్నారు.జగన్ రెడ్డి విధ్వంస పాలనలో ప్రజలు ఎంతో నష్టపోయారు. నాతో సహా అందరూ బాధితులే. మేము 2014-19 మధ్య కరెంటుచార్జీలుపెంచలేదు. జగన్ రెడ్డి ఈ ఐదేళ్లలో కరెంటు చార్జీలమోతతోప్రజలనడ్డివిరిచాడు.పెట్రోల్,డీజిల్, నిత్యా వసర ధరలు పెంచి పేదలపొట్టకొట్టాడు.ఆర్టీసీ చార్జీలు పెంచాడు. చెత్త మీదకూడాపన్ను వేసిన చెత్త ముఖ్యమంత్రి జగన్ రెడ్డి. మంచినీళ్లు అడిగితే కొబ్బరి నీళ్లు ఇచ్చే గొప్పతనం, మంచితనం కోనసీమ వాసులది. కోనసీమలో ఇంటర్ నెట్ బంద్ చేశాడా లేదా? మీరేమైనా దుర్మార్గులా..ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టిన వ్యక్తి జగన్ రెడ్డి. నాశిరకం మద్యంతో మహిళల మాంగల్యాలు తెంచుతున్న దుర్మార్గుడు జగన్ రెడ్డి. మద్యంతో కోట్లరూపాయిలు తాడేపల్లి ప్యాలెస్‌కు చేర్చాడు.

**రాష్ట్రాభివృద్ధే కూటమి ధ్యేయం..** 2014లో పోటీ చేయకుండా ఎన్డీఏకి సహకరించిన వ్యక్తి పవన్ కల్యాణ్. సమాజం బాగుండాలనే కోరుకునే వ్యక్తి పవన్ కల్యాణ్. 2024లో టీడీపీ, బీజేపీ, జనసేన కలిశాం. మా ముందు నిలబడే దమ్ము జగన్ రెడ్డికి ఉందా? జగన్ రెడ్డి దెబ్బకు అన్ని రంగాలు భ్రష్టుపట్టాయి. రాష్ట్రాన్ని కాపాడుకునేందుకే మేము జతకట్టాం.దుర్మార్గుడి నుంచి ప్రజలనుకాపాడుకునేందుకే కలిశాం. మూడు జెండాలు వేరు ..కానీ మా అజెండా ఒకటే.సంక్షేమం, అభివృద్ధి, ప్రజాస్వామ్య పరిరక్షణే మా ధ్యేయం.

**కాపులకు న్యాయం చేస్తాం..** కాపుల్లో కూడా పేదలున్నారు. వారి కోసం ఏడాదికి రూ. 1000 కోట్లు ఖర్చు పెట్టాం. కాపుల కోసం ఐదేళ్లలో రూ. 10 వేల కోట్లు ఖర్చు పెడతానని ప్రగల్భాలు పలికిన జగన్ రెడ్డి కనీసం 10 కోట్లైనా ఖర్చు పెట్టాడా?

ఈ ముఖ్యమంత్రి తమాషా ఆడుతున్నాడు. తనను విమర్శించే వారిపైఆయాకులాల వారి చేత బూతులు తిట్టించడం దుర్మార్గం కాదా? మీరు కొట్టే దెబ్బ జగన్ రెడ్డికి అదిరిపోవాలి. భవిష్యత్ లో ఇంట్లో నుంచి బయటకు రాకుండా చేయాలి.

**రాష్ట్రానికి మంచిరోజులు రాబోతున్నాయ్..**
గోదావరి జిల్లాల్లో స్థానిక సమస్యలు పరిష్కరిస్తాం. దెబ్బతిన్న కొబ్బరి పంటకు పూర్వ వైభవం తెస్తాం. వరికి గిట్టుబాటుధర కల్పిస్తాం. ఏ రైతుకూ అన్యాయం జరక్కుండా చర్యలు తీసుకుంటాం. సూపర్ సిక్స్‌తో మీముందుకు తెచ్చాం. పవన్ క్యలాణ్ మరో 4 పాయింట్లు చెప్పారు. మొత్తం 10 పాయింట్లతో మీకు ఆర్థిక భరోసా కల్పిస్తాం.యువతకు ఉద్యోగాలు కల్పిస్తాం. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలిస్తాం. పేదలకు పింఛను రూ. 4 వేలు ఇంటికే పంపుతాం.వికలాంగులకురూ.6వేలు ఇస్తాం. వాలం టీర్లకు జీతం రూ.10వేలుఅందిస్తాం. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు త్వరలో డిక్లరేషన్ తెస్తాం. జనాభా దామాషా ప్రకారం అందరికీ న్యాయం చేస్తాం.

సూర్య
తూర్పుగోదావరి
శుక్రవారం
12 ఏప్రిల్ 2024


## రాజవొమ్మంగిలో జూదగాళ్ళు అరెస్ట్



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని రాజవొమ్మంగి గ్రామ పంచాయతీ శాంతినగర్ గ్రామ శివారున జూదం ఆడుతున్న 16 మందిపై దాడి చేసి పట్టుకున్నట్లు స్థానిక ఎస్సై ఎస్ వెంకయ్య తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వీరందరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున అలానే గ్రామంలో నూకాంబిక అమ్మవారి జాతర మహోత్సవాలు నిర్వహిస్తున్నందున ప్రజలు ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు, జూదాలు నిర్వహించిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్థానిక సీఐ ఎన్ సన్యాసినాయుడు, ఎస్సై ఎస్ వెంకయ్యలు హెచ్చరించారు.

## తెదేపాలో మాజీ కౌన్సిలర్, పలువురు చేరిక



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట పట్టణ శివారు యానాదుల కాలనీ చెందిన మాజీ కౌన్సిలర్ పంతాడి ధనరాజుతో పాటు పలువురు కాలనీ ప్రజలు గురువారం తెలుగుదేశం పార్టీలో చేరారు. పంతాడి ధనరాజు ఆధ్వర్యంలో ఈ చేరికల కార్యక్రమం జరిగింది. మాజీ కౌన్సిలర్ ధనరాజు ఇటీవల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి పెద్దాపురం ఇంచార్జి దవులూరి దొరబాబు సమక్షంలో చేరిన విషయం తెలిసిందే. అయితే మరలా ఆయన గురువారం తెలుగుదేశం పార్టీలోకి ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. ధనరాజుతో పాటు ఆ కాలానీకి చెందిన పలువురు మహిళలు, యువత తెదేపాలో చేరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అడబాల కుమారస్వామి, బడుగు శ్రీకాంత్, కంటే జగదీశ్, వల్లూరి దొర, దాట్ల శ్రీనివాస్, పలువురు జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# విధ్వంస పాలన, రౌడీ రాజ్యం కావాలా..? అభివృద్ధి కావాలా?

-నిడదవోలులో ఉమ్మడి భారీ బహిరంగ సభ

-ఒకే వేదికపై చంద్రబాబు, పవన్, పురంధేశ్వరి

**పెరవలి, మేజర్ న్యూస్ :** ఒకే వేదికపై మూడు పార్టీల అధ్యక్షులు పాల్గొని ప్రసంగించడం అరుదుగా చూడవచ్చు అటువంటి అరుదైన సన్నివేశం ఏప్రిల్ 10వ తేదీ బుధవారం రాత్రి తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గం నిడదవోలు పట్టణంలో భారీ బహిరంగ సభలో జరిగింది. ఈ సభలో పాల్గొన్నతెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి కలిసి ఒకే వేదికపై నుండి ప్రసంగించడంతో కార్యకర్తల ఆనందానికి అంతే లేకుండా పోయింది. ఇదే వేదికపై నిడదవోలు తెదేపా ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు బూరుగుపల్లి శేషారావు నిడదవోలు జనసేన తెదేపా బీజేపీల ఉమ్మడి అభ్యర్థి కందుల దుర్గేష్‌లు పాల్గొని కార్యకర్తలను ఉత్తేజపరిచారు. ఈ సందర్భంగా తెదేపా అధ్యక్షుడు చంద్రబాబు మాట్లాడుతూ అధికారం అంటే మాకు ప్రజా సేవ చేసే అవకాశం అని జగన్ రెడ్డికి అధికారం అంటే దోపిడీకి ప్రజాసంపద లూటికి లైసెన్స్ వంటిదని గత ఐదేళ్లలో రాష్ట్రం లో బాగుపడింది. జగన్ రెడ్డి ఒక్కడే అని యువతకు ఉద్యోగాలు కావాలా గంజాయి డ్రగ్స్ కావాలా అని ప్రశ్నించారు కేంద్రం మద్దతుతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందామని మూడు పార్టీలది ఒకటే అజెండా అదే సంక్షేమం అభివృద్ధి ప్రజాస్వామ్య పరిరక్షణ అన్నారు పొత్తును గెలిపించడం కోసం నేను పవన్ కళ్యాణ్



త్యాగాలు చేసమని ప్రజల కోసం త్యాగం చేసి పోరాడుతున్న పవన్ ఒక రియల్ హీరో అన్నారు. ఈ సునామీలో వైసిపి కొట్టుకోవడం తధ్యమని అగ్నికి వాయువు తోడైనట్లు ప్రజాగళంకి వారాహి తోడైందన్నారు ప్రజల నుండి పుట్టిన ఈ అగ్ని చెడును దహించబోతుంది అహంకారాన్ని బూడిద చేయబోతుంది అన్నారు. సైకిల్ స్పీడ్ కు తిరుగేలేదు గాజు గ్లాస్ జోరుకు ఎదురేలేదు కమల వికాసానికి అడ్డే లేదు అన్నారు రాష్ట్రానికి ఇకపై అన్ని మంచి రోజులే అని భవిష్యత్తు మొత్తం యువతదేనని రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి మూడు పార్టీలు చేతులు కలిపాయని మూడు జెండాలు వేరైనా అజెండా ఒక్కటే సంక్షేమం అభివృద్ధి ప్రజాస్వామ్య పరిరక్షణ మా అజెండా అని ఆయన అన్నారు. నేడు జగన్ రెడ్డి కబంధహస్తాల్లో దెబ్బతిన్న రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి కలిసాము అని 40 ఏళ్ల అనుభవం గల నేను ప్రజాసేవకే తపిస్తున్న పవన్ కళ్యాణ్ దేశాన్ని ప్రపంచంలో నెంబర్ వన్ చేయాలనుకునే నరేంద్ర మోడీ కలిసి వస్తున్నామని పవన్ కళ్యాణ్ సినిమా హీరోగా కోట్ల ఆదాయం సుఖమైన సినిమా జీవితాన్ని వదులుకొని ప్రజలకు సేవ చేయడం కోసం వచ్చారన్నారు. ప్రజల తరఫున ప్రశ్నిస్తూ పవన్ కళ్యాణ్ నిలబడినందుకు అభినందిస్తున్నానన్నారు తమపై అనేక రకాలైన దాడులు చేశారని అవమానించారని అయినా ఎక్కడ తగ్గకుండా నిలబడ్డందుకు పవన్ కళ్యాణ్ ను అభినందించారు. నేను ఇబ్బందుల్లో ఉన్నప్పుడు అండగా నిలబడాన్ని ఎప్పుడు మర్చిపోను అని చీకటి పాలనను అంతం చేసే ఈ పోరాటంలో ప్రభుత్వ వ్యతిరేక ఓటు చేలకూడదని ప్రకటించని వ్యక్తి పవన్ కళ్యాణ్ అన్నారు మన సంకల్పానికి కేంద్ర సహకారం అవసరమని బిజెపితో కలిసామన్నారు. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్ర అభివృద్ధికి ఆక్సిజన్ వంటిది ఈ కూటమి అన్నారు. తూర్పుగోదావరి జిల్లా లో ఈ కూటమి క్లీన్ స్వీప్ చేస్తుందని ఆయన అన్నారు. పది రూపాయలు ఇచ్చి 100 రూపాయలు దోచేసే దొంగల ప్రభుత్వం వైసీపీ ది అన్నారు ఇప్పుడు సంపద పెంచే కూటమి కావాలా సచివాలయాన్ని సైతం తాకట్టు పెట్టి అప్పులు తెచ్చేవారు కావాలా అని సభికులను ప్రశ్నించారు. ఆడబిడ్డలు అందరూ ఆలోచించుకోవాలని ధరల బాదుడు కావాలో ప్రజాపాలన కావాలో ఆలోచించాలి అన్నారు. జే బ్రాండ్స్ తో ప్రాణాలు తీసి ఆస్తుల దోచుకునే వారు కావాలో జే బ్రాండ్స్ ని పూర్తిగా నిషేధించేవారు కావాలో ఆలోచించాలని అన్నారు. ఏటా జాబ్ కాలండర్ అన్న జగన్ రెడ్డి ఎన్ని ఉద్యోగాలు ఇచ్చాడు మెగా డీఎస్సీ పేరుతో ఎంతమందిని దగా చేశారని తెలుసుకోవాలన్నారు.

### శ్రీ శ్రీ శ్రీ నూకాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న భక్తులు



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలంలోని కాండ్రకోట గ్రామంలో వేంచేసియున్న శ్రీ శ్రీ నూకాలమ్మ అమ్మవారిని గురువారం భక్తులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థానం కార్యనిర్వహణ అధికారి తలాట వెంకట సూర్యనారాయణ, దేవస్థానం చైర్మన్‌ల ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు. కార్యనిర్వాహణ అధికారి తలాట వెంకట సూర్యనారాయణ తెలుపుతూ దేవస్థానం, పరిసర ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు ప్రత్యేక శానిటేషన్ నిర్వహించడం జరుగుతుందని, అలాగే భక్తులకు మంచినీటి సౌకర్యంతో పాటు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో చంటి పిల్లలకు పాలు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు.

## నేటి మహిళ



**వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ :** నేటి మహిళల్లో పట్టుదల ఎక్కువే ఎందుకంటే పురుషులకు ఏమాత్రం తగ్గకుండా చిన్న, చిన్న, వ్యాపారాలు చేస్తూ ఇంటికి పెద్ద దిక్కుగా ఉంటున్నారు. ఇంట్లో ఖర్చులు పెరగడంతో కష్టంలో ఆనందంలో పురుషులకు తోడుగా ఉంటూ చిన్న చిన్న వ్యాపార రంగంలో స్థిరపడుతున్నారు. ప్రస్తుత ఫ్యాషన్ కి అనుగుణంగా పల్లెల్లో ఫ్యాన్సీ సంబంధించిన వ్యాపారం చేస్తూ పిల్లలను చదులకోసం ఇద్దరూ కష్టపడుతున్నారు. గతంలో ఇంటికే పరిమితమైన మహిళలు అన్నీ రంగాల్లో రాణిస్తున్నారు. ఈ మార్పుతో కుటుంబాల్లో ఆర్థిక ఇబ్బందులు తొలగి కష్టంతో, ఆనందం కూడా పొందుతున్నారు. ఏది ఏమైనా ఏజెన్సీ మహిళల్లో గొప్ప వ్యాపార వేత్తలు కూడా ఉన్నారని చెప్పొచ్చు.

### శ్రీశ్రీశ్రీ సత్తమ్మ తల్లి ఆలయం వద్ద మహా అన్నసంతర్పణ

- ఆలయ ధర్మకర్త దాయన రాంప్రసాద్ ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష పూజలు
- అమ్మవారి లడ్డు ప్రసాదం వేలాదిమందికి పంచిన సుశీల స్వీట్స్ అధినేత దంపతులు





**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** రమణయ్యపేట శివారు ఆంజనేయ నగర్, పేట కాలవ గట్టు వద్ద వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ సత్తమ్మ తల్లి ఆలయం వద్ద కొత్త అమావాస్య సందర్భంగా మహా అన్నసంతర్పణ ఏర్పాటు చేశారు. ఈ అన్నసంతర్పణకు వేలాదిమందిగా భక్తులు తరలివచ్చి అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయ ధర్మకర్త దాయన రాంప్రసాద్ ఆధ్వర్యంలో సత్తమ్మ తల్లి అమ్మవారికి విశేష పూజలు నిర్వహించి అమ్మవారి కుంకుమ, గాజులు వచ్చిన మహిళలకు అందజేశారు. అనంతరం సుశీల స్వీట్స్ అధినేత కుడుపూడి వెంకటేష్ సుశీల దంపతులు అమ్మవారి లడ్డు ప్రసాదాన్ని వేలాదిమందికి పంపిణీ చేశారు. కోరిన వారికి కోరికలు తీర్చే అమ్మ సత్తమ్మ తల్లి అని భక్తులకు ఎంతో నమ్మకం. ప్రతి ఏటా అంగరంగ వైభవంగా ఈ అమ్మవారి జాతర సందర్భంగా సత్తెమ్మ తల్లి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు గరగల నృత్యం, కోయ డాన్స్, తీన్మార్ డబ్బులతో ఆఖరి రోజు చేస్తారు.


### చంద్రబాబు సమక్షంలో తెదేపాలో చేరిన కుమ్మర శాలివాహన జిల్లా అధ్యక్షుడు పసలపూడి భద్రయ్య



**పెరవలి,మేజర్‌న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలం పెరవలి గ్రామస్తులు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కుమ్మర శాలివాహన సంఘం జిల్లా అధ్యక్షుడు అయిన పసలపూడి భద్రయ్య ఏప్రిల్ 11వ తేదీ గురువారం నిడదవోలు మాజీ శాసనసభ్యులు నిడదవోలు తెదేపా ఇంచార్జ్ బూరుగుపల్లి శేషారావు ఆధ్వర్యంలో నిడదవోలు బస చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో జాయిన్ అయ్యారు చంద్రబాబు చేతుల మీదగా పసలపూడి భద్రయ్యకు తెదేపా కండువాను వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

ఈ సందర్భంగా పసలపూడి భద్రయ్య మాట్లాడుతూ కుమ్మరి శాలివాహన సంగం సభ్యులం అందరం తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలుగుదేశం పార్టీ పుట్టినప్పటి నుండి తెలుగుదేశంలో క్రియాశీలక కార్యకర్తగావ్యవహరించిన తను కొంతకాలం వేరే పార్టీలోకి వెళ్ళవలసివచ్చిందని తిరిగి సొంతగూటికి చేరుకోవడం పట్ల ఆనందంవ్యక్తం చేశారు. తనను తెలుగుదేశం పార్టీ లోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు కు కృతజ్ఞతలు తెలియజేసారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండల పరిధిలో అనూరు సబ్ స్టేషన్‌లో కొండపల్లి ఫీడర్ యొక్క ఆర్‌డిఎస్ఎస్ పని కారణంగా ది.12..వ ఉదయం గం.8.00 నుంచిమధ్యాహ్నం గం.11.00 వరకు 33/11 కె.వి. అనూరు సబ్ స్టేషన్ వచ్చే 33 కె.వి. బిక్కవోలు ఫీడర్ ఎల్‌సి కారణంగా అనూరు సబ్ స్టేషన్ పరిధిలోని అనూరు, కొండపల్లి మరియు వాలు తిమ్మాపురం గ్రామాలలో విద్యుత్ నిలిపివేయబడునని ఏపీ ఈపీడీసీఎల్ఇ.ఇ ఏ.వి.ఎన్.డి. ఎస్ ప్రభాకర్ ఒక ప్రకటనలో భాగంగా తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు అందరూ సహకరించాలని కోరారు.

# అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం

-సంబంధితశాఖలు సమన్వయంతో సజావుగా త్రాగునీరు సరఫరా చేయాలి

-డివిజన్ రెవిన్యూ డివిజనల్ అధికారి చైత్రవర్షిణి



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** వాతావరణ కేంద్రం హెచ్చరికలు నేపథ్యం అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని ఆమేరకు సంబంధిత శాఖలు సమన్వయం తో పనిచేసి త్రాగునీటి సరఫరా లో ఎటువంటి ఆటంకాలు లేకుండా తగిన ముందుస్తు ఏర్పాట్లు చేసుకోవాలని రాజమహేంద్రవరం డివిజన్ రెవిన్యూ డివిజనల్ అధికారి ఏ. చైత్ర వర్షిణి గురువారం ఒక ప్రకటనలో తెలియ చేశారు. మున్సిపల్ కమిషనర్, ఎంపిడిఓ లు త్రాగునీటి సరఫరా లో ఎటువంటి ఆటంకాలు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ భవనాలు, మాల్స్, దేవాలయాలు, స్కూల్స్, ఇళ్ళు లేని నిరుపేదలకు రాత్రి బస చేసే ప్రదేశాల్లో, తదితర ప్రాంతాల్లో చలి వేంద్రాలు ఏర్పాటు చెయ్యాలి. శివారు ప్రాంతాల్లో నివాస గృహాలకు , బహిరంగ ప్రదేశాల్లో పనులు చేసే కార్మికులకు, సమస్యాత్మక ప్రాంతాల్లో నీడ వుండేలా చూసుకోవాలి. స్థానికంగా ఉండే పార్కులను సాయంత్రము వేళల్లో తెరిచి ఉంచాలి. ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలి.స్వచ్ఛంద సంస్థలు, రోటరీ క్లబ్, లెయిన్స్ క్లబ్, ఇతర సేవా సంస్థల ఆధ్వర్యంలో తగిన వసతులు కల్పించాలి. త్రాగునీరు, మజ్జిగ పంపిణీ కోసం ప్రత్యేక కార్యచరణ సిద్ధం చేసుకోవాలి. అధిక ఉష్ణోగ్రతలు నేపథ్యంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అత్యవసర మందులు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా, ఆసుపత్రుల చుట్టూ ఆవరణ చల్లగా ఉండే విధంగా చూసుకోవాలి. 108. 104 సేవలు అందుబాటులో ఉంచాలి. వాటిలో ఐస్ ప్యాక్, ఐ వి ఫ్లూయిడ్స్, మందులను అందుబాటులో ఉండేలా చూసుకోవాలి.పశు సంవర్ధక శాఖ పశువులకు , కోళ్లు తదితర వాటి రక్షణ కోసం జాగ్రత్తలు తెలియ చేసే విధంగా గోడ ప్రతుల ద్వారా ప్రచారం నిర్వహించాలి. విద్యా శాఖ విద్యార్థులకి తగిన స్వచ్ఛమైన త్రాగునీరు స్కూల్స్ లో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి .అగ్ని మాపక కేంద్రం ఆధ్వర్యంలో ప్రమాదాలు నివారణ కోసం ముందుస్తు చర్యలు తీసుకోవాలి.సమాచార , టెలికాం శాఖల ఆధ్వర్యంలో వాతావరణ కేంద్రం అధిక ఉష్ణోగ్రతలు హెచ్చరికలు నేపథ్యంలో ఎప్పటి కప్పుడు ప్రజల్లో విస్తృత స్థాయిలో ప్రచారము నిర్వర్తించిన, వివిధ సామాజిక మాధ్యమాల్లో అవగాహన కల్పించాలి.

## తూర్పు గోదావరి జిల్లాలో ఎన్నికల ప్రక్రియ

## పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన రాష్ట్ర జనరల్ అబ్జర్వర్ రామ్ మోహన్ మిశ్రా

-కలక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమీకృత కమాండ్ కంట్రోల్ కేంద్రం పరిశీలన


-అధికారులు , సిబ్బంది పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం

-స్వీప్ ఫోటో ప్రదర్శన తిలకించిన రామ్ మోహన్ మిశ్రా



రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : జిల్లాలో రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ రూపొందించిన మార్గదర్శకాలు మేరకు వివిధ విభాగాల్లో నిర్వహిస్తున్న పనితీరు, రికార్డుల నిర్వహణ పట్ల రాష్ట్ర సాధారణ ఎన్నికల పరిశీలకులు రామ్ మోహన్ మిశ్రా సంతృప్తి వ్యక్తం చేశారు. గురువారం తూర్పు గోదావరి జిల్లా పర్యటన లో భాగంగా రాష్ట్ర సాధారణ ఎన్నికల పరిశీలకులు రామ్ మోహన్ మిశ్రా కలక్టరేట్ లో ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన వివిధ విభాగాలను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా కే. మాధవీలత ,ఎస్పి జగదీష్ లతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా రామ్ మోహన్ మిశ్రా సువిద, తదితర విభాగాల్లో నిర్వహిస్తున్న రికార్డుల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతికూల వార్తలు, సంఘటనలు, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన నేపథ్యంలో అధికారులూ చేపడుతున్న కార్యకలాపాలు పై సమగ్ర సమాచారం తెలుసుకోవడం జరిగింది. ఆయా విభాగాల్లో పని చేస్తున్న సిబ్బంది,అధికారులతో మిశ్రా సంభాషించి, ఆయా రికార్డుల నిర్వహణ కోసం తీసుకుంటున్న చర్యలపై వివరాలు తెలుసుకుని, వారికీ గల అవగాహన పట్ల సంతృప్తి వ్యక్తం చేసి ప్రోత్సహించడం జరిగింది. సి విజిల్, ఎన్నికల ప్రవర్తన నియమావళి కి సంభందించి తీసుకున్న చర్యల గురించి పరిశీలకులకి కలెక్టర్ మాధవీలత వివరించడం జరిగింది. రెవిన్యూ, పోలీసు, ఇతర శాఖలతో సమన్వయం చేసుకోవడం జరిగిందనీ తెలియ చేశారు. తొలుత కలెక్టరేటులో ఏర్పాటు చేసిన సువిధ సెల్ ను పరిశీలించి , నామినేషన్ల నమూనా ఫారం కోసం ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ రిజిస్టర్ ను పరిశీలించారు. వివిధ అనుమతుల కోసం వచ్చిన అర్జీలు, వాటి పరిష్కారం వివరాలు తెలుసు కున్నారు. ఏ ఏ అనుమతులు జారీ చేయడం జరుగుతుంది, అందుకు అనుగుణంగా అక్కడ ఏర్పాటు చేసిన నిర్వహణ తీరును పరిశీలించడం జరిగింది. అనంతరం స్వీప్ కార్యక్రమం, ఓటర్ అవేర్నెస్ నేపథ్యంలో తీసుకున్న ఫొటో గ్యాలరీ ని సందర్శించారు. సమీకృత కమాండ్ కంట్రోల్ రూమ్ ను సందర్శించారు. కమాండ్ కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేసిన నిర్వహణ తీరుపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సి విజిల్., ఎమ్ సి సి., ఎక్సపెండిచర్ సెల్, సువిధ కంట్రోల్ కేంద్రం, జిల్లా స్థాయి ప్రధాన కంట్రోల్ రూం, 1890 425 2540 టోల్ ఫ్రీ, 1950 కాల్ సెంటర్, ఎన్ జి ఎస్పి సెల్, ఫిర్యాదుల పర్యవేక్షణ విభాగం, వెబ్ కాస్టింగ్, జిపిఎస్ ట్రాకింగ్, మీడియా పర్యవేక్షణ విభాగాలను పరిశీలించడం జరిగింది. మీడియా లో ఎన్నికల ఏర్పాట్లు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుపై వచ్చే ప్రతికూల వార్తలను నమోదు చేసే విధానం, వాటి పరిష్కార తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా కె. మాధవీలత సంబంధించిన వివరాలను తెలియజేస్తూ ప్రచారం కోసం వాహనాల అనుమతులను 48 గంటల్లో ఇవ్వడం జరుగుతున్నట్లు తెలిపారు. సి విజిల్ యాప్, ఎమ్ సి ఎం సి , కంప్లైంట్ పై తక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతోందని తెలిపారు. మీడియాలో వచ్చే ప్రతికూల వార్తలు, రాజకీయ పార్టీల ఫిర్యాదులకు సంబందించి వివరాలు, జిల్లా ఎన్నికల అధికారి, సంబంధిత రిటర్నింగ్ అధికారులకు ఎప్పటి కప్పుడు పంపించి వివరణలు తెలుసుకోవడం, ఆ సమాచారం రాజకీయ పార్టీల కు తెలియ చేస్తున్నట్లు తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే కథనాలు, అంశాలపై తీసుకుంటున్న రాష్ట్ర ఎన్నికల ప్రత్యేక పరిశీలకులు రామ్ మోహన్ మిశ్రా కి సమగ్ర సమాచారం వివరించడం జరిగింది. పేస్ బుక్, వాట్సాప్, ట్విట్టర్, మాధ్యమా లలో వచ్చే రాజకీయపరమైన ప్రకటనలు, సంబంధిత అంశాలను పరిశీలించి వాటిని సంబంధిత రిటర్నింగు అధికారులకు పంపడం ద్వారా అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టరు వివరించారు.

## భక్తి శ్రద్ధలతో రంజాన్ ప్రార్థనలు



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** ముస్లీంల పవిత్ర పండుగ అయిన రంజాన్ పండుగను ముస్లీం ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. సామర్లకోటలో ముస్లీం కుటుంబాలకు పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, వైసీపీ నియోజక వర్గ ఇంచార్జి దవులూరి దొరబాబు లు పాల్గొని "ఈద్ ముభారాక్" తెలిపారు. నెలరోజుల ఉపవాస దీక్షల అనంతరం సామర్లకోట పట్టణ పరిధిలోని ముస్లీమ్ ప్రజలు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ లో గురువారం ఉదయం 7 గంటల నుంచి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. జామియాతుల్ ఖురేషీ మస్జిద్ అధ్యక్షులు మహమ్మద్ ఇనాముల్లా ఆధ్వర్యంలో ఇమామ్ మహమ్మద్ ఫెయిజే ఆలం ప్రజలతో రంజాన్ ప్రార్థనలు జరిపించి రంజాన్ పండుగ విశిష్టతను వివరించారు. కాగా ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చిన రాజప్ప, వైసీపీ ఇంచార్జి దొరబాబులు మాట్లాడుతూ ముస్లీమ్ కుటుంబాలకు శుభాకాంక్షలు తెలిపారు. కాగా పట్టణ పరిధిలోని కోటపేట, పెన్షన్ లైన్ మసీదులోనూ రంజాన్ పండుగ ప్రార్థనలు ముస్లీమ్ కుటుంబాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ ప్రార్థనల్లో తెదేపా నాయకులు అడబాల కుమారస్వామి, బడుగు శ్రీకాంత్, కంటే జగదీశ్, వల్లూరి దొర, తాతపూడి కృష్ణబాబు, కాపవరపు కుమార్, వైసీపీ నాయకులు, రాష్ట్ర కార్మిక సంఘ మాజీ అధ్యక్షులు దవులూరి సుబ్బారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ ఊబా జాన్ మోసెస్, కౌన్సిలర్ లు పాలిక కుసుమ చంటిబాబు, పిట్టా సత్యనారాయణ, పాగా సురేష్, నేతల హరిబాబు, సేపేని సురేష్, పిల్లాడి సత్యవతి, ముస్లీమ్ సంఘ నాయకులు ఎండి సైఫుల్లా, ఎండి అబీబుల్లా, జామియా మసీద్ అధ్యక్షులు ఎస్ రెహమాన్, ఇమామ్ మౌజాన్, నాయకులు మాసఫీక్ అహమద్, జానబ్ యాసీన్, సర్వర్ షరీఫ్, ఎండి వల్లీబాష, ఎండి ఖలీల్, ఎండి కరీం, ఎస్ కె మౌలానా తదితరులు పాల్గొన్నారు.

## కఠోర దీక్షకు ప్రతీక రంజాన్..



కొత్తపేట, మేజర్ న్యూస్ : కఠోర నియమ నిబంధనలతో నెల అంతా ఉపవాస దీక్షలతో పవిత్ర మాసంగా జరుపుకునే పండగే రంజాన్ పండగని కొత్తపేట నియోజక వర్గ తెదేపా ఇంఛార్జ్,ఉమ్మడి అభ్యర్థి బండారు సత్యానందరావు అన్నారు. పవిత్ర రంజాన్ పండగ పురస్కరించుకుని స్థానిక కమ్మిరెడ్డిపాలెం వద్ద ఉన్న జామియా మసీదు నందు బండారు సత్యానందరావు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేసి,ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలు అతి పవిత్రంగా భావించి నెల అంతా ఉపవాస దీక్షలతో జరుపుకునే రంజాన్ పండగ మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని కొనియాడారు. అనంతరం ముస్లిం సోదరులను ఆలింగణం చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ మీరన్ షరీఫ్, కంఠంశెట్టి శ్రీనివాసరావు, బీర ఇస్సాకు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## పిఠాపురంలో పడకేసిన పురపాలన

- సమస్యలతో సతమతమవుతున్న పిఠాపురం పట్టణం
- ఎక్కడికక్కడ నీరు లీకేజీలతో కలుషితనీరే గతి
- పట్టపగలే వెలుగుతున్న వీధిలైట్లు



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పిఠాపురం పురపాలక సంఘం పరిధి లోని పట్టణమంతా అనేక సమస్యలతో సతమతమవుతుంది. మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. మండు వేసవిలో పట్టణ ప్రజలకు త్రాగునీరు అందించాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ప్రజలకు త్రాగనీరు అందడం ప్రహసనంగా మారింది. పట్టణ పరిధిలో ఎక్కడికక్కడ త్రాగునీరు అందించే పైపులైన్లు పగుళ్ళు ఏర్పడి మురికి కాలువలు, డ్రైనేజీలలో మురికినీరు త్రాగునీటి పైపులైన్లలో చేరి మంచినీటి కుళాయిల వెంబడి ప్రజలకు మురికి నీరే ఆధారమవుతుంది. తద్వారా ప్రజలు అనేక రోగాలకు గురవుతున్నారు. మోహన్ నగర్ వంటి ప్రాంతాలలో ట్యాంకర్లతో సరఫరా చేసినా అవి సమయానికి అందక ప్రజలు నానా అవస్తలు పడుతున్నారు.

త్రాగునీరు పైపులైన్లకు పగుళ్ళ ఏర్పడి నడిరోడ్డుపై రోజుల తరబడి ప్రవహిస్తున్నా అధికారులు పట్టించుకోవడంలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్న పరిధిలోని జగ్గయ్య చెరువు కాలనీ మండల పరిషత్ ఆఫీసు వద్ద మరియు ఇతర ప్రాంతాలలో సూర్యునితో పోటీపడుతూ పట్టపగలే వీధిలైట్లు వెలుగుతూ దర్శనమిస్తున్నాయి.

గత 13 రోజులుగా పట్టపగలే వీధిలైట్లు వెలుగుతూనే ఉన్నాయని, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. చిన్నపాటి కరెంట్ బిల్లు, ఇంటి పన్ను, కొళాయి పన్ను కట్టకపోతే... పేదలపై అమాంతం విరుచుకుపడే అధికారులు ప్రజా సమస్యలు పరిష్కరించడంలో మాత్రం అలసత్వం వహిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎన్నికల విధుల కారణంగా కొంతమంది అధికారులు ఎన్నికల విధుల్లో బిజీగా ఉన్నా... మరి కొంతమంది అధికారులు మాత్రం ఎన్నికల విధుల పేరుతో ప్రజా సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇకనైనా అధికారులు ప్రజాసమస్యలు పరిష్కరించాలని, స్వచ్ఛమైన త్రాగునీరు అందించేందుకు కృషి చేయాలని, పట్టపగలే వెలుగుతున్న వీధిలైట్లను గుర్తించి విద్యుత్తును ఆదాచేసి పర్యావరణాన్ని కాపాడడానికి పాటుపడాలని పట్టణ వాసులు కోరుతున్నారు.